# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

- కాంగ్రెస్ పాలన వస్తే రైతులకు తప్పని కష్టాలు
- రైతే రాజు అని నిరూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్
- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న టేక్మాల్ కాంగ్రెస్ నేతలు

టేక్మాల్, నవంబర్ 26 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణ తెలంగాణ ప్రజలు కష్టాలపాలవుతారని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని బొడగట్, సూరంపల్లి, చెరువు ముందరి తండా, కమ్మరికత్త, షాబాద్ తండా, ఎల్లు పేట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ ప్రజల జీవన విధానం మారిందని, నాటి తెలంగాణకు నేటి తెలంగాణను చూసి ప్రజలు ముఖ్యమంత్రిగా మళ్లీ కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని, 5 హెచ్‌పీ మోటరు నుంచి 10 హెచ్‌పీ మోటరు రైతులు వాడాలని చెపుతున్న కాంగ్రెస్ కనీసం పొలాలకు సరిపడే కరెంట్ ఇవ్వకుండా,మోటర్లు మార్చమనడం సరికాదన్నారు.

## భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు

సందర్భంగా బోడగట్టు, సీఎం తాండ, కమ్మరికత్త, ఎల్పుగొండ, టేక్మాల్ కాంగ్రెస్ కార్యకర్తలు, వట్‌పల్లి మండలానికి చెందిన బిజిరిపురం గ్రామ కాంగ్రెస్ రైతులు బంగారు యాదయ్య, సుమారు 130 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాశ్, ఎంపీపీ చింత స్వప్నరవి, ఎంపీటీసీలు నారాయణ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సాయిలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్వేతా చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముఖ్తార్, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీటీసీ చైర్మన్ బాలయ్య, మామిడి సుధాకర్ రెడ్డి, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో సీఎం తండా మహిళలతో అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్


నల్లకుంట తండాలో ఆహ్వానం పలుకుతున్న గ్రామస్తులు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి


పెద్దశంకరంపేట : భూర్గుపల్లిలో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట, నవంబర్ 26 : బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని కేంద్రపుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని భూర్గుపల్లి గ్రామంలో సర్పంచ్ సరితామల్లేశం ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటువేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ప్రజలకు వివరించారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు పెద్దశంకరంపేట మండలం మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. దేశంలో ఎక్కడా లేకుండా మన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిలు, కోటయ్య, రాజేశ్, ప్రశాంత్, అశోక్, అనిల్, బేతయ్య, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# క్రాంతికిరణ్‌కు మాల సంఘాల జేఏసీ మద్దతు


అందోల్ : జోగిపేటలో మాట్లాడుతున్న మాల సంఘాల జేఏసీ నాయకులు

అందోల్, నవంబర్ 26 : అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌కు రాష్ట్ర మాల జేఏసీ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, కన్వీనర్ కనకరాజు, వైస్ చైర్మన్లు నాను, అనిల్ ఆదివారం అందోల్‌లో మాట్లాడారు. సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. నాయకులు మాధవ్, రామకృష్ణ, నగేశ్, సాయికృష్ణ, చంద్రమౌళి, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


ఫత్తేపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


# అభివృద్ధి చేశాం.. ఆదరించండి

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, నవంబర్ 26 : కాంగ్రెస్ మాటలను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కల్హేర్ మండల పరిధిలోని ఫత్తేపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బిలిగే గణేశ్ తన 50 మంది అనుచరులతో పాటు కాంగ్రెస్ నాయకులు గంగోల సాయి గౌండ, కుమార్, గంగారామ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలోచించి అభివృద్ధిని ఆదరించాలని ప్రజలకు కోరారు.


ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ ఉప సర్పంచ్ గణేశ్, నేతలు

# గడపగడపకూ ప్రచారం


సిర్గాపూర్ : కడ్పల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సిర్గాపూర్, నవంబర్ 26 : నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితోనే సిర్గాపూర్ మండలం అభివృద్ధి చెందిందని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం బొక్కస్‌గ్రామంలో గడపగడపకూ ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మార్లు గెలుపొందిన ఎమ్మెల్యే గత ఏడేండ్ల తన పాలనలో సిర్గాపూర్‌కు ప్రత్యేక మండల కేంద్రం ఏర్పాటు చేశారని, రూ.4 కోట్లతో ఎస్టీ గురుకులం సముదాయం నిర్మించారని, ప్రతి తండాకు బీటీ రోడ్డు, అంతర్గత సీసీ రోడ్లు అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్, నాయకులు సంజీవ కుమార్ తదితరులు ఉన్నారు. సిర్గాపూర్‌లో జడ్పీటీసీ రాఘవరెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరావు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో అన్ని రంగాల్లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. యాదవ రావు, ఉపసర్పంచ్ రాజు, రాజాగౌడ్, నర్సాగౌడ్, నారయణ, బాబు తదితరులు ఉన్నారు.


సిర్గాపూర్ : బొక్కస్‌గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి,నేతలు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657